క్లుప్తంగా

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాముడు

కోడుమూరు రూరల్ : వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలను అరికట్టాలని ఎంపీడీఓ రాముడు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో బుధవారం ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. మండలంలో 200రోజులకు సంబంధించి చేపట్టబోయే పనులకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అడిగినవారందరికీ ఉపాధి పనులు కల్పించి కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. అలాగే చిన్న, సన్నకారు రైతులను గుర్తించి పండ్ల తోటల సాగుపై అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



రైతులతో మాట్లాడుతున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: మండలంలోని ఈర్లదిన్నె, కొత్తకోట గ్రామాల్లో బుధవారం ఏఓ మల్లేష్‌కుమార్ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవస్యా పద్ధతులపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. చీడపీడల నివారణకు తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ హిమబిందువు, రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, జెడ్‌బీఎన్‌ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పులకుర్తిలో 'పొలం పిలుస్తోంది'



సాగు మెలకువలను రైతులకు వివరిస్తున్న ఏఓ రవిప్రకాష్

కోడుమూరు రూరల్ : మండలంలోని పులకుర్తి గ్రామంలో బుధవారం ఏఓ రవిప్రకాష్ రైతులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగు మెలకువలను ఏఓ రైతులకు వివరించారు. మొక్కజొన్నకు కత్తెర పురుగుతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని, నివారణకు ఇమామెక్టిన్ బెంజోటను మొక్కజొన్న సుడులలో వేయాలని సూచించారు. రబీలో పంటలు సాగు చేసిన రైతులు గడువులోగా పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని చెప్పారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



సీసీ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఏఈ ప్రసాద్

కోడుమూరు రూరల్ : అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్ సూచించారు. మండల కేంద్రం కోడుమూరులోని కొండపేటలో జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను వర్క్ ఇన్‌స్పెక్టర్ మద్దిలేటితో కలిసి ఏఈ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లు సీసీ డ్రైన్ల నిర్మాణాలను చేపట్టాలని, పనుల్లో ఎలాంటి అవకతవకలకు తావుండ రాదని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

16న పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ఓర్వకల్లు: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఈ నెల 16వ తేదీన శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయడంపై ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు తప్పక హాజరు కావాలని సూచించారు.

17న భగవద్గీత పఠన పోటీలు

కర్నూలు కల్చరల్: చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో వీఆర్ కాలనీలోని చిన్మయ ప్రభావళి ఈనెల 17వ తేదీ ఉదయం 8.30 గంటలకు జిల్లాస్థాయి భగవద్గీత పఠన పోటీలు నిర్వహించనున్నట్లు మిషన్ బాధ్యులు స్వామిని సుప్రేమానంద సరస్వతి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు.

బెంబేలెత్తిస్తున్న భౌభౌ

- గుంపులు గుంపులుగా సంచరిస్తున్న గ్రామ సింహాలు
- బాటసారులు, వాహనదారులపై దాడులు
- బయటకు వచ్చేందుకు జంకుతున్న జనం



సి.బెళగల్లో రాత్రి వేళ్లలో రోడ్డుపై సేదతీరుతున్న వీధి కుక్కలు

సి.బెళగల్: గ్రామ సింహాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. బాటసారులు, వాహనచోదకులను వెంటపడి గాయపరుస్తున్నాయి. దీంతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. సి.బెళగల్ మండలంలో భౌభౌల బెడద మరీ ఎక్కువగా ఉంది. మండలంలో ఎక్కడో ఒకచోట ప్రజలు కుక్కల దాడులలో గాయపడుతూనే ఉన్నారు. చిన్నారులను ఆడుకునేందుకు పంపాలన్నా, ద్విచక్రవాహనంపై వెళ్లాలన్నా భయపడుతున్నారు జనం. సి.బెళగల్ మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా, మూడు మజారాలతో కలిపి21 గ్రామాలు ఉన్నాయి. దాదాపు 62 వేలకు పైగా జనాభా ఉన్నట్లు అధికారుల అంచనా. ప్రతి సంవత్సరం మండలంలో వందల సంఖ్యలో కుక్కకాటుకు గురవుతున్నారు. ఏటేటా కుక్కకాటు బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏటేటా పెరుగుతున్న కుక్కకాటు బాధితులు

మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వీధి కుక్కలు గుంపులుగుంపులుగా దర్శనమిస్తున్నాయి. ప్రధాన కూడళ్లలో, బస్టాండ్ ప్రాంతాల్లో వీటి సంఖ్య మరీ ఎక్కువగా ఉంటుంది. నడిరోడ్డులో దర్జాగా గుంపులుగుంపులుగా సేద తీరుతుంటాయి. దీంతో రోడ్డుపై వెళ్లేందుకు భయపడుతు న్నారు ప్రజలు. గతేడాది మడంల కేంద్రం సి.బెళగల్లో వీధికుక్కలు 11 నెలల బాలుడితో పాటు, నలుగురిని తీవ్రంగా గాయపరచాయి. అదేవిధంగా కంబదహాల్, పోలకల్ గ్రామాల్లో ఈ మధ్య కాలంలో కొంతమందిని గాయపరచిన కుక్కలు, గతవారం కొత్తకోట గ్రామంలో ఇద్దరు విద్యార్థులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరిచాయి. మండలంలోని సి.బెళగల్, పోలకల్ పీహెచ్‌సీలలో 2023, 2024 సంవత్సరాలలో జనవరి నెల నుంచి అక్టోబర్ నెల వరకు కుక్కకాటుతో నమోదైన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.

క్ర సం.	నెల	పోలకల్ పీహెచ్‌లో నమోదైన కేసులు 2023-2024		సి.బెళగల్ పీహెచ్‌లో నమోదైన కేసులు 2023-2024	
1	జనవరి	37	36	15	20
2	ఫిబ్రవరి	20	29	34	32
3	మార్చి	19	33	22	42
4	ఏప్రిల్	17	31	14	38
5	మే	22	20	34	38
6	జూన్	14	18	31	31
7	జూలై	25	27	14	25
8	ఆగష్టు	21	26	24	20
9	సెప్టెంబర్	18	26	20	16
10	అక్టోబర్	43	36	29	44
	మొత్తం:	236	282	237	306

చర్యలు తీసుకుంటాం



గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంటోందని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. కుక్కల దాడిలో గాయపడిన వారు ఇబ్బందులు పడుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. వీధి కుక్కల తరలింపు, సంతానం కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆలోచిస్తున్నాం. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతాం. –ఈశ్వరయ్యస్వామి, ఈఓఆర్డీ, సి.బెళగల్

కుక్కలను గ్రామాల నుంచి తరలించాలి



గ్రామాల్లో కుక్కల చాలా ఎక్కువగా ఉన్నాయి. రోడ్లపై, వీధులలో ఎక్కడపడితే అక్కడ గుంపుగుంపులుగా దర్శనమిస్తున్నాయి. వెంటపడి కాటేస్తున్నాయి. దీంతో ప్రజలు భయపడుతున్నారు. వీధి కుక్కలను గ్రామాల నుంచి తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. అన్ని గ్రామాల్లో ఇదే సమస్య ఉంది. అధికారులు ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.
– గొర్ల మద్దిలేటి, వార్డు సభ్యుడు, సి.బెళగల్

కేసులు పెరుగుతున్నాయి



గతంతో పోల్చుతే ఈ మధ్య పీహెచ్‌సీకి వచ్చే కుక్కటు బాధితుల సంఖ్య బాగా పెరుగుతోంది. నెలలో దాదాపు 20 నుంచి 40 కేసుల మధ్య బాధితులు ఉంటున్నారు. అధికంగా ఫిబ్రవరి నుంచి మే నెలల మధ్యలో, అదేవిధంగా అక్టోబర్ నెలలో కుక్కల దాడులు అధికంగా ఉంటున్నాయి. మందులు అందుబాటులో ఉన్నాయి. కుక్క కాటుకు గురైన వ్యక్తులు నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి రావాలి.
– డాక్టర్ మిథున్‌కుమార్‌రెడ్డి, సి.బెళగల్ పీహెచ్‌సీ వైద్యులు

పంచాయతీలు ముందుకు వస్తే చర్యలు



మండలంలో వీధికుక్కల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కుక్కల నియంత్రకు చర్యలు పంచాయతీ అధికారులు తీసుకోవాల్సి ఉంది. వారు తగిన ఏర్పాట్లు చేస్తే మేము మా శాఖ తరపున కుక్కలకు సంతానం కలుగకుండ ఆపరేషన్లు చేస్తాం. అయితే అందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లను పంచాయతీ అధికారులు చేపట్టాల్సి ఉంటుంది. కుక్కలకు ఆపరేషన్లు చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం.
– ప్రవీణ్‌కుమార్, పశువైద్యుడు, సి.బెళగల్ పశువైద్యశాల

పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విద్యార్థినుతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి గనియా

పాణ్యం: మండల పరిధిలోని మద్దూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా తనిఖీ చేశారు. విద్యార్థినులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం అందజేస్తున్న తీరుపై ఆరా తీశారు. తాగునీటి వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో లభించే నీరు వాడుకోవాడానికే పని వస్తాయని, తాగునీరు కాదని హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ప్రతి రోజు బిందెలతో తెస్తున్నామని వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

కల్లూరు: విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని డీఈఓ శామ్యూల్ పాల్ సూచించారు. మండల పరిధిలోని చిన్నటేకూరు సమీపాన ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను డీఈఓ శామ్యూల్ పాల్, పాఠశాల చైర్మన్ కేజే రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఓడిపోతే కృంగిపోకూడదని, తదుపరి అదే గెలుపునకు నాంది అవుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జస్మిత్ కౌర్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి



ప్రజాపోరు యాత్రంలో పాల్గొన్న సీపీఎం నాయకులు

కల్లూరు: ప్రజలపై భారం వేయాలనుకున్న కరెంట్ ట్రూ అప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కల్లూరు అర్బన్ 35వ వార్డులోని చింతలముని నగర్, గనిగుంతలు,ఈశ్వరప్ప నగర్, శివప్పనగర్, భగవాన్ నగర్ ప్రాంతాల్లో నాయకులు ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. సీపీఎం నాయకులు రాధాకృష్ణ, సాయిబాబా, సుధాకరప్ప మాట్లాడారు. ప్రభు త్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో గతంలో వాడిన విద్యుత్‌కు అదనంగా చార్జీలు చెల్లించాలంటూ రూ. 18వేల కోట్లు భారాన్ని ప్రజలపై మోపుతుందన్నారు. ఈ అదనపు భారాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు హుస్సేన్ బాష, శ్రీనివాసులు, సూర్యనారాయణ, గోవిందు, మద్దిలేటి,మధు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి



ప్రజాపోరు యాత్రలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు నాగన్న

ఓర్వకల్లు: కూటమి సర్కార్ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు వివరిస్తూ సీపీఎం నాయకులు చేపట్టిన ప్రజాపోరు యాత్ర బుధవారం గుట్టపాడు, ఎన్ కొంతలపాడు, ఉయ్యాలవాడ, శకునాల గ్రామాల్లో సాగింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రజలు ఐకమత్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నాగన్న పిలుపునిచ్చారు. పరిశ్రమల హబ్ కోసం ఏపీఐఐసీ పేరుతో తీసుకున్న గుట్టపాడు, కొంతలపాడు, మీదివేముల, ఉయ్యాలవాడ తదితర గ్రామాల రైతులకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించకపోవడం సమంజసం కాదన్నారు. బాధిత రైతులకు ఎకరాలకు రూ. 20 లక్షలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రబాబునాయుడు, మధుసూదన్, మద్దిలేటి, చాంద్‌బాషా, మాసూంబాషా, మహబూబ్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలి




సమావేశంలో మాట్లాడుతున్న నగిరి శ్రీనివాసులు

గడివేముల: ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్లు మహబూబ్ బాషా, నాగన్న రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఏపీటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడారు. 2023 జూలై నుంచి నూతన పీఆర్సీ అమలు కావాల్సి ఉందని, అయితే ఇంతవరకు వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పీఆర్సీ కమిషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని, అంతవరకు 30 శాతం మధ్యంతర భతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి, కవిత, ప్రతాపరెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

కర్నూలు (టౌన్): నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు తెలిపారు. ఆయన బుధవారం స్థానిక నగరపాలక, పోలీసు అధికారులతో కలిసి గాయత్రీ ఎస్టేట్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, రాజ్‌విహార్, ఆనంద్ టాకీస్ ప్రాంతాల్లో పర్యటించారు. కేసీ కెనాల్ వద్ద శుక్రవారం నిర్వహించనున్న కార్తీక దీపోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు, పాత కృష్ణానగర్ రైల్వే బ్రిడ్జిని పరిశీలించారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వెడల్పు తగ్గించడం, రాజ్‌విహార్‌లో వాటర్ ఫౌంటెన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చెట్ల కొమ్మలు తొలగించాలని, ఆనంద్ థియేటర్ వద్ద మరో కూడలి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు రహదారుల భద్రత కమిటీ సూచనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, సీఐలు మన్సూరుద్దీన్, హుస్సేన్, ఎంఈ సత్యనారాయణ, డీఈఈ మనోహర్ రెడ్డి, కృష్ణలత, దామోదర్ ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి



రైతులతో మాట్లాడుతున్న ఏఓ హేమసుందర్‌రెడ్డి

గడివేముల: రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చునని ఏఓ హేమసుందర్‌రెడ్డి తెలిపా రు. బుధవారం మండల పరిధిలోని బిలకలగూడూరులో ఏఓ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వ హించారు. పొలాలను పరిశీలించి చీడపీడల నివారణ, రసాయనాల వాడకం, విత్తన శుద్ధి ప్రయోజనాలను ఏఓ రైతులకు వివరించారు. రబీలో సాగు చేసిన పంటలకు రైతులు పంటల వారీగా బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. డిసెంబర్ 15వ తేదీ నాటికి ఒక ఎకరానికి వరికి రూ. 126, మినుము రూ. 48, పప్పు శనగ రూ. 84 , ఉల్లి రూ. 90, వేరుశనగకు రూ. 64 చొప్పున ప్రీమియం ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు.

పాణ్యం: పంటల సాగులో రైతులు సకాలంలో సస్య రక్షణ చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ జయప్రకాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం పాణ్యం, నెరవాడ గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో వర్షాలను దృష్టిలో ఉంచుకోని రైతుల త్వరగా పంట కోతలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి పుల్లయ్య, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఉచిత న్యాయం అందించడమే లక్ష్యం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి

సి.బెళగల్: ప్రజలందరికీ ఉచిత న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ జడ్జి లీలా వెంకట శేషాద్రి అన్నారు. బుధవారం స్త్రీ శక్తి భవన్‌లో ఏర్పాటు చేసిన మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మహిళల రక్షణకు ఏర్పాటు చేసి, అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మనోహర్, హేమలత మాట్లాడుతూ ఎవరితోనైనా బాధించబడుతున్న మహిళలు తమను సంప్రదిస్తే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సదుపాయం కల్పిస్తామన్నారు. బాధితులు టోల్ ఫ్రీ నంబర్ 19100 కు కాల్ చేసి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ కోడుమూరు సీడీపీఓ వరలక్ష్మి, ఎస్ఐ తిమ్మారెడ్డి, కర్నూలు ఏపీఎం వెంకటస్వామి, ఎంపీడీఓ రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా, గురుకులాలను తనిఖీచేసిన జడ్జి

మండల కేంద్రం సి.బెళగల్‌లోని కస్తూర్బా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి లీలా వెంకట శేషాద్రి తనిఖీ చేశారు. ముందుగా కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి పాఠ్యాంశాలను విద్యార్థినులను జడ్జి అడిగి తెలుసుకున్నారు. బాలికలతో పాఠ్య పుస్తకాలను చదివించారు. బయాలజీపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంగ్లిష్ బోధనపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎస్ఓ జ్యోతికి జడ్జి సూచించారు. అదేవిధంగా తరగతి, వంట, సరుకుల గదులను పరిశీలించారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి తదితర అంశాలను పరిశీలించి సూచనలు చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన భోజనాన్ని జడ్జి రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం గురుకుల పాఠశాల జడ్జి సందర్శించారు. స్థితిలావస్థలో ఉన్న గదులను పరిశీలించారు. తమకు సరిపడ భవనాలు లేవని, అవసరమైన మేరకు తాగునీరు లేదని విద్యార్థులు జడ్జి దృష్టికి తీసుకొచ్చారు.

అప్ప తీసుకొని బెదిరింపులు

కర్నూలు (టౌన్): అప్పు తీసుకొని తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని నగరంలోని గోపీనగర్‌కు చెందిన చత్రపతిరెడ్డి నాలుగవ పట్టణ పోలీసులను ఆశ్రయించారు. వివరాలు.. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన మొర్రి శెట్టి రవి అనే వ్యక్తితో ఆర్థిక పరమైన లావాదేవీలు ఉన్నాయి. రూ. 1.26 కోట్లకు సంబంధించిన లావాదేవీలపై వివాదాలు నెలకొన్నాయి. డబ్బులు అడిగినా తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల మొర్రి శెట్టి తమ్ముడు జగన్‌లు తనపై అసభ్యకరంగా వీడియోలు పోస్టు చేస్తు మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

సి.బెళగల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి ఈ నెల 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం మండంలోని అధికారులు, పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వాణ పత్రాలు అందజేశారు. ప్రతిఒక్కరూ పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కర్నూలు రూరల్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గార్గేయపురం గ్రంథాలయ అధికారిణి జ్యోతిభాయి తెలిపారు. 15న పుస్తకప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారుల స్మరణ, 17న కవి సమ్మేలనం, 18న వ్యాసరచన పోటీలు, 19న మహిళా సాధికరతపై చర్చ ఉంటుందని ఆమె వివరించారు. అదేవిధంగా 20న వారోత్సవాల ముగింపు సందర్భంగా విజేత విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని చెప్పారు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : కర్నూలు
I.P.No: 47/2024
S.Md.ఇస్మాయిల్ ..అర్జీదారు
(ఎదురు)
N.రామదాసు మరియు ఇతరులు ..ప్రతివాదులు
జనరల్ నోటీసు
యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా, పై అర్జీదారు అయిన S.Md. ఇస్మాయిల్ తండ్రి: Md.అక్బర్, నివాసం: MIG-50, Housing Board Colony, B-Camp, Kurnool గారు మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కర్నూలు నందు తనను దివాలా దారుగా ప్రకటించమని పై దివాలా అర్జీని N.రామదాసు మరియు ఇతరులపై దాఖలు పరచియున్నారు. కావున ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు వున్నచో అర్జీ వారు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ తేది:16.12.2024న ఉదయం 10:30గం.లకు సదరు కోర్టు ముందు హాజరై తమ యొక్క అభ్యంతరములను తెలుపుకోగలరు. లేనిచో దివాలా దారు అర్జీలో కనబరచిన ప్రతివాదుల పరోక్షములో తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 16-12-2024, కర్నూలు
యస్.పాపన్న, B.A.,LLB
అర్జీదారు అడ్వకేట్, కర్నూలు.
సెల్: 9963876004, 8341425604.

నేడు జీపీడీపీపై శిక్షణ

కల్లూరు: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ నాగేశాచలరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

తప్పిన ప్రమాదం

గడివేముల: మండల కేంద్రమైన గడివేముల మోడల్ స్కూల్ విద్యార్థులను తీసుకువచ్చే ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభానికి తగలడంతో తటిలో తప్పింది. బుధవారం నంద్యాల నుంచి గడివేములకు వస్తుండగా కరిమద్దెల గ్రామ సమీపంలో విద్యుత్ స్తంభానికి తగిలినా ఏ ప్రమాదం జరగలేదు. దీంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
DISTANCE EDUCATION
■ M.Sc Courses Available in Distance Botany, Zoology, Microbiology, Chemistry, Organic Chemistry, Psychology, Food & Nutrition, Mathematics, Statistics, Computer Science. Sri Vijayadurga Degree College, Kurnool. Ph: 9030628410, 9398122900 [L-796391]

REAL ESTATE
PLOT FOR SALE
■ ఫ్యూచర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి న్యూ వెంచర్ అక్షయ డ్రీమ్ వ్యాలీ హుస్సేనాపురం ఊరు అనుకొని వివిధ వెంచర్ల మధ్యన తక్షిణం ఇల్లు కట్టుకొనే అవకాశం కలదు. తక్కువ ధరకు ప్లాట్లు అమ్మబ డును. సంప్ర: 6300265849. [L-783270]

HOUSE FOR SALE
■ 4 సెంట్లు గల ఇల్లు, అత్యంత ఆధునీకరణములతో వాస్తుతో ఆహ్లాదకరమైన లక్ష్మీ మెగా హోమ్స్ నందు సూదిరెడ్డిపల్లె రోడ్, కర్నూలు. ఆసక్తి గల వారు సంప్ర : 9059965028 [C-1237626]

FARM LAND FOR SALE
■ బంపర్‌ఆఫర్:- గొట్లగట్టులో గల మా ఫామ్ ల్యాండ్ 22 సెంట్లలో రూ. 7,95,000/- 100 మొక్కలు, 2 సెంట్లలో ఫామ్ హౌస్ కట్టించి ఇవ్వబడును. 1 యూనిట్ కొన్నవారికి 5 గ్రా॥ బంగారు కాయిన్, 1 ఫ్రిజ్ 185LTR మరియు పట్టుచీర రూ.3,000 విలువకలది ఇవ్వబడును. వివరాలకు సంప్ర॥ ✆ 73969 29808 [O-793932]

SERVICES
ASTROLOGY
■ మహంకాళి జ్యోతిష్యాలయం: మీ బొటన వేలి గుర్తును, ముఖ లక్షణము బట్టి ప్రేమ, పెళ్లి, శత్రుబాధ, నరదిష్టి, ఎటువంటి సమస్యలకైనా పరిష్కారం చూపబడును. వాస్తు, వశీకరణము. 9949851959. [L-783269]

బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647. [V-6600]

WANTED
■ కర్నూలు నందు రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఆఫీస్ బాయ్, డ్రైవర్ కావలెను. జీతము + అలవెన్స్ కలవు. సంప్ర: 94904 11188 [L-783272]
■ హైదరాబాద్ నగరంలోని GIS సర్వేకు డోర్ టు డోర్ సర్వే చేయడానికి టీం లేదా అభ్యర్థులు కావలెను. సెల్: 83285 30936, 83092 00876 [SCA24000634]
■ కర్నూలు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. అర్హత: 10th/P/F, జీతం: 12వేలు, కొన్ని చోట్ల రూం మరియు భోజనం కలదు. సంప్ర: 9581776925, 9652447856. [L-1262597]
■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073 [SCA24000627]

■ అనంతపురము, కడప, కర్నూలు జిల్లాల్లో కిసాన్ మిత్ర ప్రోగ్రామ్ నందు ఫీల్డ్ వర్క్ చేయడానికి 10th, ఇంటర్, డిగ్రీ చదివిన స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్: జీతం: 16వేలు. & డిస్ట్రిక్ట్ మేనేజర్: జీతం: 25వేలు. ✆ 9885417885, 8341890291, 9000501816. [A-762476]
■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15-40వేలు. ఫ్రీ రూం+ భోజనం. HYD. 6309020999 [HA-98991]
■ మర్చంట్ నేవీలో Cruise Shipsలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు, విభాగం అన్ని డిపార్టుమెంట్స్ వ: 18–27, Qly: 10th & అబోవ్, లాయిడ్స్ మ్యారిన్ సర్వీసెస్ Pvt. Ltd, Hyd, T.G., కోయంబత్తూర్ (TN) Ph: 7675982065 [SCA24000632]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.